శాస్త్రికి జీవన సాఫల్య పురస్కారం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

బాలాజీ విద్యా సంస్థల అధినేత పివిఎస్.శాస్త్రికి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందు కున్నారు. ఆదివారం విజయవాడలో ప్రయివేటు స్కూల్స్ అసోసియేషన్ సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా విద్యాభివృద్ధికి శాస్త్రి చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఆయనను లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించారు. లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకున్న శాస్త్రికి బాలాజీ విద్యా సంస్థల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

అవార్డును అందుకుంటున్న శాస్త్రి

జాగా...వేసేయ్ పాగా...

- -ఆక్రమణల్లో కాలువలు, డ్రయినేజీలు
- -అనధికార వంతెనలతో సాగునీటికి ఇక్కట్లు
- -పట్టించుకోని అధికార యంత్రాంగం
- -ఆందోళన చెందుతున్న రైతులు

ప్రజాశక్తి - రాజోలు

కోనసీమలో తాగు, సాగునీరంతా కాలువలపైనే ఆధారపడుతుంది. రాజోలు పరిధిలోని తాటిపాక నుంచి సఖినేటిపల్లి వరకు పి.గన్నవరం ప్రధాన పంట కాలువను ఆనుకుని ఉన్న ఉప కాలువలు, పిల్ల కాలువల ద్వారా వేల ఎకరాలకు సాగునీరు, 5 మంచినీటి రక్షిత పథకాలకు మంచి నీరు ఈ కాలువల ద్వారానే సరఫరా అవుతంది. అయితే ఈ కాలువల దుస్థితి రోజురోజుకూ అధ్వానంగా మారుతుంది. ప్రధానంగా ఉప కాలువలు, పిల్ల కాలువల వెంట ఆక్రమణలు పెరగడంతో కాలువల నిడివి తగ్గిపోతుంది. ఫలితంగా నీటి సరఫరాలో ఇబ్బందులు తప్పడం లేదు. పైగా చెత్త, వ్యర్థాలు కాలువల్లో వేయడంతో పంట కాలువలు మురుగుకాలువల మాదిరిగా దర్శనమిస్తున్నాయి. దీంతో పంటసాగుకు రైతులు, తాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అక్రమ నిర్మాణాలు..

రాజోలు మండలం తాటిపాక నుంచి ములికిపల్లి వరకూ ప్రధాన పంట కాలువ చెంత అక్రమ నిర్మాణాలు చెపట్టి సాగునీటి కాలువను అక్రమిస్తున్నారు. దీనికి తాటిపాక, మెగలికుదురు, గెద్దాడ, వేగివారిపాలెం, కడలి, ములికిపల్లి పంచాయతీలకు చెందిన కొందరి అధికారులకు చేతులు తడిపి అక్రమ నిర్మాణాలకు అనుమతులు తెచ్చుకుంటున్నారు. తద్వారా అక్రమ నిర్మాణాలు చేపట్టి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. రాజోలు మండలంలోని శివకోటి నుంచి దిండి, రామరాజులంకకు సాగు నీరందించే కాలువ వెంట ఇటీవల ఆక్రమణలు పెరిగాయి. ఇటీవల స్థానికంగా 216 జాతీయ రహదారి విస్తరణ పనులు చేయడంతో రహదారి వెంట వ్యాపారాలకు అనువుగా

వంతెనలకు అనుమతి లేదు

రాజోలు శివకోడు పంట కాలువలపై ఆక్రమణలు ఉన్నట్లు గుర్తించాం. ఏ వంతెన నిర్మాణానికీ అనుమతి లేదు. ఫిర్యాదు వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆక్రమణలు తొలగిస్తాం. వంతెనలు, నిర్మాణాలకు సంబదిత పంచాయతీ అధికారులు అనుమతులు ఇవ్వడంతో తమ సిబ్బంది ఏమీ చేయలేకపోతున్నారు.

-రమేష్‌బాబు, ఎఇఇ, ఇరిగేషన్

మెయిన్‌రోడ్డు పక్కన గల కాలువ వైపు ఆక్రమణలు

ఉంటుందని భావించిన కొందరు కాలువ వెంట తాత్కాలిక నిర్మాణాలు ఏర్పాటు చేశారు. రాజోలు- శివకోటి ప్రధాన పంట కాలువపై రైతుల ఆందోళనతో వంతెనలు తొలగించినా మురుగునీటి గొట్టాలు ధ్వంసం చేయకపోవడంతో పంట కాలువ మురుగు కాలువలా దర్శనిమిస్తుంది. రాజోలు, మటపర్తి కాలువ, సఖినేటిపల్లిలోని అంతర్వేది ఎల్‌ఎఫ్ ఛానల్ వెంట పలు చోట్ల అక్రమంగా నిర్మాణాలు ఉన్నాయి.

అన్నీ అనధికార వంతెనలే..

మలికిపురం పంట కాలువపై అనుమతులు లేకుండా అనధికారికంగా పలు వంతెనలు నిర్మించారు. స్థానిక ఎత్తు వంతెన నుంచి వెంకటేశ్వరస్వామి ఆలయం మీదుగా వినాయకుడి ఆలయం వరకు సుమారు కిలో మీటరు మేర విస్తరించి ఉన్న ఈ కాలువ పై ప్రస్తుతం 30కి పైగా వంతెనలు ఉన్నాయి. అసలు పంట కాలువ కనిపించని పరిస్థితి ఉంది. ఆయా దుకాణాల వారు ఎవరి తిన్నగా వారు కాలువపై అనుమతులు లేకుండా ఈ కాలువ నుంచి అనుసంధానమైన మొండికోడు పంట కాలువ ద్వారా మలికిపురం, వివిమెరక, మోరిపోడు తదితర గ్రామాల్లో సుమారు 400 ఎకరాలకు సాగు నీరందుతుంది. రాజోలు మండలం రాజోలు నుంచి శివకోటి వరుకు కిలోమీటర్ వీస్తీర్ణం ఉన్న పంటకాలువపై 90 వంతెనలు నిర్మించారు. ఈ కాలువపై 1495 ఎకరాలు సాగునీరు అందుతుంది. కనీసం పంట కాలువకు మరమ్మతులు చేయడానికి వీలు లేని పరిస్థితి ఇక్కడ నెలకొంది. అనుమతులు లేకుండా వంతెనలు నిర్మిస్తుంటే అది కారులు ఏమీ పట్టించుకోకపోవడం దారుణమని రైతులు అభిప్రాయ పడుతున్నారు. బట్టేలంక నెంబర్ 1, 2, గూడపల్లి నెంబర్ 1, 2 పంట కాలువలు, మోరి, మట్టపర్రు రామరాజులంక పంట కాలువ గట్లు ఆక్రమణలకు గురయ్యాయి. గన్నవరం ప్రధాన పంట కాలువ గట్టు పలు చోట్ల ఆక్రమణలకు గురైంది. మలికిపురం పంట కాలువపై ఉన్న అనధికార వంతెనలను తొలగించి పంట కాలువను శుభ్రం చేయాలని ఈ పంట కాలువపై సాగు చేస్తున్న రైతులు కోరుతున్నారు.

అంతా మా ఇష్టం..

వంద సంవత్సరాలకు పూర్వం నిర్మించిన ఆనకట్టలు, బ్యారేజీలు, లాకులు, షట్టర్లు, టన్నేళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. కాలువలు చాలాచోట్ల మేటలు వేశాయి. నాచు, తూటి, గుర్రపు డెక్క, రెల్లుగడ్డి పెరిగాయి. కాలువగట్లు బలహీనంగా ఉన్నాయి. చాలాచోట్ల గండ్లు పడుతున్నాయి. మరికొన్నిచోట్ల కాలువగట్లపై మట్టి తవ్వుకుపోవడం జరుగుతుంది. అరకొరగా మరమ్మతులు చేస్తున్నప్పటికీ కట్టుదిట్టమైన రక్షణ చర్యల్ని ప్రభుత్వం చేపట్టడం లేదు. చాలాచోట్ల ఈ కాలువ గట్లుపైన ఆలయాలు, మండపాలు నిర్మించబడుతున్నాయి. మరికొన్ని చోట్ల శాశ్వత ప్రాతిపదికన పక్కాభవన నిర్మాణాలు జరుగుతున్నాయి. అయినప్పటికీ ఇరిగేషన్, పిడబ్ల్యూడి అధికారులు ఏవిధమైన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో కాలువల నిర్వాహణకు డెల్టా కలాసులు, మైలు కూలీలు ఉండేవారు. ఆ సిబ్బంది ప్రస్తుతం కన్పించడం లేదు. దీంతో కాలువ ఆక్రమణలను పట్టించుకునే వారు కరువైన పరిస్థితి నెలకొంది.

దాక్షారామ పిహెచ్‌సిలో వైద్య సేవలు అందిస్తున్న స్టాఫ్ నర్స్ కోటేశ్వరీ

సమ్మెలోనే పిహెచ్‌సిల వైద్యులు

సిబ్బందితోనే రోగులకు వైద్యం
పట్టించుకోని ప్రభుత్వం

ప్రజాశక్తి - రామచంద్రపురం

చర్చలు విఫలం కావడంతో వైద్యులు ఇంకా సమ్మెలోనే కొనసాగుతున్నారు. ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు పూర్తిగా సమ్మెలో పాల్గొనడంతో రోగులు ఇక్కట్లకు గురవుతున్నారు. దీంతో ఆయా ఆరోగ్య కేంద్రాల్లో స్టాఫ్ నర్సులే వచ్చిన రోగులను పరీక్షించి మందులు అందజేస్తున్నారు. సమస్యాత్మ కంగా ఉన్న కేసులు రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారు. నియోజకవర్గంలో ద్రాక్షారామ, కుందూరు, పామర్రు, వెల్ల పిహెచ్ సిలలో రోగులకు వైద్య సేవలు అందుతున్నాయి. అన్ని ఆరోగ్య కేంద్రాల్లోనూ ఇద్దరు వైద్యులు సమ్మెలో పాల్గొనడంతో ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. ఇక ప్రభుత్వం ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు సమ్మెలో పాల్గొనడంతో హోమి యో వైద్యులను, ఆయుష్ వైద్యులను ఆయా ఆరోగ్య కేంద్రాలకు డిప్యూటేషన్ పై బదిలీ చేసింది. అయితే ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న హోమియో వైద్యులు కేవలం అత్యవసర కేసులను పరీక్షించి వారిని ఏరి యా ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారు. ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందాలంటే కచ్చితంగా వైద్యులు సేవలు అందించాల్సి ఉంది. ఇక సమస్యల పరిష్కా రం అయ్యేవరకు ఆరోగ్య కేంద్రం లో వైద్యులు సమ్మె పూర్తిస్థాయిలో కొనసాగించేందుకు నడుంబిగించి నట్లు తెలుస్తుంది. ఈ మేరకు వైద్యులు సోమవారం చలో విజయవాడ బయలుదేరి వెళ్లారు.

ద్రాక్షారం ఆరోగ్య కేంద్రానికి వైద్యుల సమ్మెతో హోమియో ఆసుపత్రి నుంచి డాక్టర్ ప్రతిమను ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. కోటిపల్లి హోమియో వైద్యులు సుదీప్‌ను కుందూరు ఆరోగ్య కేంద్రానికి ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. అయితే హోమియో వైద్యులు ఇంగ్లీష్ వైద్యంపై అంతగా అవగాహన లేకపోవడంతో వచ్చిన కేసులను పరిశీలించి ఏరియా ఆసుపత్రులకు పంపిస్తున్నామని డాక్టర్ ప్రతిమ ప్రజాశక్తి తెలిపారు.

నేతన్నలకు బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని అంగరలో గణపతి చేనేత సహకార సంఘం కార్మికులకు ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిలు విడుదల చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బకాయిల విడుదల చేసే చేనేత కార్మికులు చేపట్టిన రిలే నిరహారదీక్షకు ఎంపిఆర్‌పిఎస్‌తోపాటు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీల సంఘం అధ్యక్షులు ధూళి జయరాజు, వీరమల్లు శ్రీనివాస్ మద్దతు తెలిపారు చేనేత కార్మికులకు రావలసిన బకాయిలను తక్షణమే విడుదలచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల సమస్యలు స్పందించకపోతే చేనేత కారులకు అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టి.మహేష్, కె.వెంకట్రావు, బి.దావీద్, ఎం.గణపతిరావు, శలా సుబ్రహ్మణ్యం, శలా వీర్రాజు, బల్లా కోటేశ్వరరావు, జి.సత్యనారాయణ పాల్గొన్నారు

చేనేత కార్మికులకు మద్దతు ఇస్తున్న ఎంఆర్‌పిఎస్ నేత

బడ్డీ కొట్టును ప్రారంభిస్తున్న మంత్రి సుభాష్

చిరు వ్యాపారులకు బడ్డీ కొట్లు అందజేత

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఏడుగురు చిరు వ్యాపారులకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బడ్డీ కొట్లను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అందజేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో చిరువ్యాపారులైన ఎండమడల రాము, వై.మల్లేశ్వరి, దార్ల దేవనాదం, కె.ప్రభాకర రావు, అహ్మద్ అలీషా, జి.కనకరామకృష్ణ, దుర్గాదేరా కృష్ణప్రసాద్‌లకు బడ్డీ కొట్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సంతోషమే పాలకుల లక్ష్యం కావాలన్నారు. సమాజంలో పేదరిక నిర్మూలన కోసం కూటమి ప్రభుత్వం పి-4 కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ పేద ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు పేదలను గుర్తించి వారు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు దృష్టి సారించినట్లు తెలిపారు. బడ్డీ కొట్లు అందజేసిన ఫౌండేషన్‌కు చిరువ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సరిహద్దు రాళ్ల ఏర్పాటుకు శ్రీకారం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

జిల్లాలో బ్రిటిష్ కాలం నాటి మ్యాపులు, సర్వే ప్రమాణాల ప్రకారం పంట కాలువలు, డ్రయినేజీలకు సరిహద్దు రాళ్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ వెల్లడించారు. సోమవారం నడిపూడి లాకు వద్ద ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పంట కాలువలు సర్వేను నాలుగైదు నెలల్లో పూర్తి చేసి పూర్తిగా ఆక్రమణలను తొలగించి సరిహద్దు రాళ్ల ఏర్పాటుకు ప్రతిపాదించామన్నారు. రైతులకు సకాలంలో సాగునీరు అందించడంతో పాటు మురుగు నీరు సవ్యంగా పారేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పంటలు ముంపునకు గురికాకుండా ఉండేలా అడ్డంకులను తొలగిస్తామని చెప్పారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా ట్రాఫిక్‌ను పూర్తిగా నివారించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వాణిజ్య కూడళ్ళు, రద్దీ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన విగ్రహాలు సర్వే ప్రకారం తొలగిస్తూ పంచాయతీలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సర్వే అనంతరం బ్రిటిష్ సర్వే కొలమానం ప్రకారం 100 మీటర్లకు ఒక సరిహద్దు రాయిని ఏర్పాటు చేసి ఆ స్తంభంపై ఇయర్ మార్క్ పూర్తి వివరాలను రాయించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఎవరు ఈ సరిహద్దు దాటి ముందుకు రాకూడదని ఆయన హెచ్చరించారు. ఆక్రమణలను న్యాయబద్ధంగా తొలగించేందుకు ఆయా గ్రామాల ప్రజలు పూర్తిగా జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. స్థానిక ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు స్ఫూర్తితో నడిపూడి లాకు వద్ద బ్రిటిష్ సర్వే ప్రమాణాలకు అనుగుణంగా సర్వే నిర్వహించి తొలుతగా సరిహద్దు రాయిని స్థాపించడం జరిగిందన్నారు. ఎంఎల్ఎ ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్ర జల వనరుల శాఖ చరిత్రలోనే నిలిచిపోయేలా కలెక్టర్ మహేష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ నిషాంతి సహకారంతో నియోజకవర్గంలో అన్ని ప్రధాన పంట కాలువలు, మురుగు కాలువలు సరిహద్దుల వెంబడి రాళ్లను వేస్తున్నట్లు చెప్పారు. చమురు సహజ వాయువు నిక్షేపాలను వెలికితీస్తున్న సంస్థలకు ఈ సర్వే వల్ల ఆక్రమణలు తొలగించబడి సుమారు 50 అడుగులు విస్తరణతో రోడ్లు వెడల్పు చేయబడి పటిష్టమైన రహదారులు నిర్మించేందుకు ఈ సర్వే ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఆర్‌డిఒ కె.మాధవి, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, నాయకులు మెట్ల రమణబాబు, తహశీల్దార్ అశోక్ ప్రసాద్, రెవెన్యూ, సర్వే సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సరిహద్దు రాళ్లు వేస్తున్న కలెక్టర్, ఎంఎల్ఎ అయితాబత్తుల

సిసిఆర్‌టి శిక్షణకు ఉపాధ్యాయుడు ఎంపిక

ప్రజాశక్తి - మండపేట

భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే సిసిఆర్‌టి. శిక్షణకు మండలంలోని ద్వారపూడి జడ్‌పి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు నాగళ్ళ శ్రీనివాసరావు ఎంపికయ్యారు. నూతన విద్యావిధానం 2020కి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తుంది. ఈ నేపథ్యంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి శ్రీనివాసరావు ఒక్కరే ఎంపిక య్యారు. ఈనెల 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయపూర్‌లో జరిగే శిక్షణకు వెళ్తున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును పాఠశాల హెచ్ఎం సవితాల సుబ్రమణ్యం, ఎస్ఎంసి ఛైర్మన్ అనుమాల జయ రవీంద్రయాదవ్, అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు గండి స్వామిప్రసాద్, ఉపాధ్యాయులు అబినందించారు.

ఎన్.శ్రీనివాసరావు

జిల్లా పర్యటనను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ఈ నెల 9వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే జిల్లా పర్యటనను జయప్రదం చేయాలని ఎపి ఎన్‌జిఒ అసోసి యేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జె.మల్లికార్జు నుడు, ఆర్.మోహన్ కోరారు. సోమవారం అంగర, కపిలేశ్వరపురం, మండపేటలో వివిధ శాఖల ఉద్యోగుల సమావేశం జరిగింది. జిల్లా అడహాక్ కమిటీని నియమించేందుకు ఎన్‌జిఒ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆలపాటి విద్యాసాగర్, రమణ రానున్నారని తెలిపారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన 21 తాలూకా యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు పాల్గొనాలని కోరారు. ఈ పర్య టనలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు కె.తాతారావు, బి.రవి, జి.రాజేం ద్రప్రసాద్, ఎం.రామకృష్ణ, గోపాలకృష్ణ, నానిబాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యూనియన్ నేతలు

కార్టూ'నిజం'



సెంట్రల్ జైళ్లు కిటకిట

- 3,764 మంది ఉండాల్సినచోట 4,988 మంది ఖైదీలు

చెకుముకి సైన్స్ సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - అమలాపురం

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు గోడపత్రికను కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆవిష్కరించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు జె.సత్యనారాయణ మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా జెవివి విద్యార్థుల్లో చదువు పట్ల పోటీ తాత్వాన్ని, సైంటిఫిక్ ఆలోచనను కలిగించి, సైంటిఫిక్ జీవన విధానం అలవర్చుకునేందుకు కృషి చేస్తుందన్నారు. అందులోభాగంగానే విద్యార్థి చెకుముకి సైన్సు మాసపత్రికను నడుపుతున్నట్లు చెరప్పారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఈ పత్రిక సర్క్యులేట్ అవుతుందని, పిల్లలలో నిభిడీకృతమై ఉన్న సామర్థ్యాలను వెలికి తీయుటకు జెవివి 1988 నుంచి చెకుముకి సైన్సు సంబరాలను నాలుగు స్థాయిలలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. అక్టోబరు 18న పాఠశాల స్థాయి, నవంబర్ 1న మండల, పట్టణ స్థాయి, నవంబర్ 23న జిల్లా స్థాయి, డిసెంబర్ 12, 13, 14 తేదీలలో రాష్ట్రస్థాయిలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి పివివివి.ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు ఉన్నత పాఠశాలల్లో చెకుముకి సైన్సు సంబరాలను నిర్వహించాలని రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులు ఇచ్చారని, జిల్లాలో అందరు విద్యాధికారులు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు విద్యార్థులను చెకుముకి సైన్సు సంబరాల్లో పాల్గొనేట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెకుముకి జిల్లా కన్వీనర్ ఎన్.అబ్బులు, జిల్లా కల్చరల్ కన్వీనర్ సిహెచ్.తులసీరావు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్, జెవివి నాయకులు

పిజిఆర్ఎస్‌లో వినతిపత్రం ఇస్తున్న యూనియన్ నాయకులు

బకాయి బిల్లులను తక్షణమే చెల్లించాలి

ప్రజాశక్తి - అమలాపురం

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల బిల్లులు వెంటనే చెల్లించాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.నాగవరలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ఆమె అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత మూడు నెలలుగా మధ్యాహ్న భోజన కార్మికులకి బిల్లులు, వేతనాలు రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రతి నెల సక్రమంగా బిల్లులు, వేతనాలు చెల్లించకపోతే పిల్లలకు ఎలా వండి వడ్డించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రతినెలా ఒకటో తేదీలోపు వేతనాలు, వంట బిల్లులు చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరొక పోరాటానికి మధ్యాహ్న భోజన పథకం కార్మికులందరూ సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె.సత్యనారాయణ, లోవలక్ష్మి పాల్గొన్నారు.

వ్యాస రచన పోటీలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - అయినవిల్లి

జిఎస్‌టి వారో త్సవాలు, అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో విద్యార్థులు ప్రతిభను చాటు కున్నారు. వ్యాసరచన పోటీలో జూనియర్స్ విభాగంలో వీరవల్లిపాలెం ఉన్నత పాఠశాల నుంచి సిహెచ్.మహాలక్ష్మి, సీనియర్స్ విభా గంలో ముక్తేశ్వరం ఉన్నతపాఠశాల నుంచి అప్పారి వేదవల్లి, వీరవల్లిపాలెం ఉన్నత పాఠశాల నుంచి సీనియర్స్ విభాగం నుంచి వక్తృత్వంలో ఎం.పల్లవి విజేతలుగా నిలిచారు. వ్యాసరచన పోటీలో ఆర్.శ్రావ్య, చింతనలంక ఉన్నత పాఠశాల నుంచి వక్తత్వంలో కె.చైత్ర వర్ధని, కె.జగన్నాధపురం పాఠశాల నుంచి చిత్రలేఖనంలో బి.లావణ్యవీరసాయి జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు ఎంఇఒ మెల్లం శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.సాయిశ్రీనివాస్, డి.రామా రావు, ఎన్.సత్యకుమారి, పి.మురుగేశ్వరావు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఎంఇఒ

కిడ్నీ బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

మండలంలోని బండారులంక గ్రామానికి చెందిన కిడ్నీ బాధితుడు సరెళ్ల వెంకటఆనంద్‌కు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు ఆర్థిక సాయాన్ని అందించారు. సోమవారం ఫౌండేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాధితునికి రూ.15 వేలు విలువ చేసే చెక్‌ను అందజేశారు. ఫౌండేషన్ నిర్వాహకులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి సరెళ్ల రామకృష్ణ, వైసిపి నాయకులు పందిరి సుబ్బరాజు, శ్రీను, నేరేడుమిల్లి శ్రీను, నేలపూడి సుగంధ కుమార్, దంగేటి సుబ్బు, గంటా లక్ష్మీప్రసాద్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయాన్ని అందిస్తున్న రమణారావు

జిఎస్‌టి తగ్గింపుపై అవగాహన

ప్రజాశక్తి - ఆలమూరు

జిఎస్‌టి తగ్గిం పుపై చిరు వ్యాపారులకు అవగాహన కార్యక్రమాన్ని సోమ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎ. రాజు పాల్గొని వ్యాపారులు వ్యక్తం చేసిన అనుమానాలను నివృత్తి చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.మోక్షంజలి, గుమస్తా కృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ధర్మాజీ, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిత్య అన్నదాన నిధికి విరాళం

ప్రజాశక్తి - అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వ రస్వామి నిత్య అన్నదాన నిధికి దాత, మండపేట వాస్తవ్యులు మేక ఏసుదాసు కుటుంబం రూ.50,049 విరాళాన్ని అంద జేశారు. సోమవారం ఆయన కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం నిత్య అన్నదాన నిధికి విరాళాన్ని అందజేసినట్లు ఆలయ ఇఒ తెలిపారు. ఆయనకు శేష వస్త్రములతో సత్కరించి, స్వామి చిత్రపటాన్ని బహుకించారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఆరోగ్యశ్రీ వర్తించక అనారోగ్యంతో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధితులకు విడుదలైన సిఎం సహాయనిధి చెక్కులను మంత్రి వాసంశెట్టి సుభాష్ బాధిత కుటుంబాలకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత 15 నెలల కాలంలో పలు దఫాలుగా సిఎంఆర్‌ఎఫ్ నిధులను బాధితులకుఅ ందజేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 11 మంది బాధితులకు రూ.7 లక్షల 40 వేల 391 విలువ చేసే చెక్కులు మంజూరు అయ్యాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు వాసంశెట్టి సత్యం, ఇతర నాయకులు పాల్గొన్నారు.

చెక్‌ను అందిస్తున్న మంత్రి సుభాష్

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న 12 మంది అరెస్టు

ప్రజాశక్తి - రాజానగరం

మండలంలో మార్గని వెంకటేశ్వరరావు ఫామ్ హౌస్ వద్ద పేకాట ఆడుతున్న 12 మందిని రాజానగరం పోలీస్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఎస్ఐ పి.నారాయణమ్మ తెలిపిన వివరాల మేరకు.. పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడులు చేశామన్నారు. ఈ దాడిలో 12 మంది పేకాడుతూ పట్టుబడ్డారన్నారు. వారి నుంచి రూ.19,840 నగదు, పేకముక్కలు, 9 బైకులు, 9 సెల్ ఫోన్లు, ప్లాస్టిక్ టేబుల్, పది కుర్చీలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

డివైడర్‌ను ఢీకొన్న ఆటో

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లిలో సోమవారం పాసింజర్ ఆటో టైరు పంక్చర్ కావడంతో డివైడర్‌ను ఢీకొని ప్రమాదం తప్పింది. అన్నవరం నుండి పోలవరం వెళ్లేందుకు ప్రయాణికులతో వెళుతున్న ఆటో డివైడర్‌ను ఢీకొని ఆగింది. అదే సమయంలో ఏదైనా లారీ వేగంగా వచ్చి ఉంటే పెను ప్రమాదం జరిగేదని గ్రామస్తులు తెలిపారు. నిత్య ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా నిర్లక్ష్యంగా ఆటోలో పరిమితికి మించి 22 మంది మహిళలతో అంత దూరం ప్రయాణం చేయడాన్ని పలువురు తప్పు పట్టారు.

రోడ్డు ప్రమాదంలో భార్య, భర్త మృతి

ప్రజాశక్తి - రంగంపేట (గండేపల్లి)

రంగంపేట మండలం కోటపాడు ఎడిబి రోడ్డులో సోమవారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి చెందారు. సామర్లకోటకు చెందిన కర్రి వీరలక్ష్మి (40), కర్రి గణేష్ (45) బైకుపై రాజమహేంద్రవరం వెళుతుండగా కోటపాడు దాటిన వెంటనే ఎడిబి రోడ్డులో వెనక నుండి కారు ఢీకొనడంతో భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పెద్దాపురం పోస్టుమార్టం తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

బైకు చోరీ కేసులో ఇద్దరికి రెండేళ్ల జైలు

ప్రజాశక్తి - గోపాలపురం

బైకు చోరీ కేసులో నేరం రుజువు కావడంతో ఇద్దరికి రెండేళ్ల జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ పి.మనోహర్ తెలిపారు. 2024 ఆగస్టు నెలలో గోపాలపురం బరోడా బ్యాంక్ పక్కన బార్బర్ షాప్ వద్ద తురాయి సత్యనారాయణకు చెందిన బైకును తాడేపల్లిగూడెంకు చెందిన పూలపల్లి శివ సుబ్రహ్మణ్యం, మరపట్ల రాజ్‌కుమార్ దొంగిలించారు. దీనిపై అప్పటి ఎస్ఐ కె.సతీష్‌కుమార్ కేసు నమోదు చేశారు. నిందితులను పట్టుకుని రిమాండ్‌కు పంపించారు. అనంతరం చార్జిషీట్ దాఖలు చేవారు. నేరం రుజువు కావడంతో కొవ్వూరు సెకండ్ అడిషనల్ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె.నాగలక్ష్మి నిందితులను జైలు శిక్ష విధించారనిఎస్ఐ తలెఇపారు. నిందితులపై పలు పాత కేసులు కూడా ఉన్నాయన్నారు. ప్రాసిక్యూషన్ తరపున సీనియర్ ఎపిపి డి.బాబూరావు వాదనలు వినిపించారన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంఖవరం మండలం ఎస్.జగ్గంపేటకు చెందిన పడాల కుశరాజు(49) గడ్డం లోవ కుమార్ బైకుపై పిఠాపురంలో వెళ్లి తిరిగి వస్తుండగా గొల్లప్రోలు ఇబిసి కాలనీ వద్ద గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొట్టడంతో రోడ్డుపై పడిపోయారు దీంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరినీ ఆసుపత్రికి తరలించగా కుశ రాజు మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

9 మందిపై బైండోవర్ కేసులు

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని కాట్రావులపల్లిలో ఘర్షణలకు పాల్పడుతున్న 9 మందిపై సోమవారం బైండోవర్ కేసు నమోదు చేసినట్టు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. వారిని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద బైండోవర్ చేసినట్టు పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

యువకుని ఆత్మహత్య

ప్రజాశక్తి - కొవ్వూరు

మండలంలోని వాడపల్లికి చెందిన అమలాపురం బాబు(25) ఆదివారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సిఐ పి.విశ్వం తెలిపిన వివరాల మేరకు ఫైనాన్స్‌లో తీసుకున్న మోటార్ సైకిల్‌కు సంబంధించిన వాయిదాలు చెల్లించాలని ఒత్తిడి తేవడంతో ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు ప్రాథమికంగా తెలిసిందన్నారు. మృతుడు బాబు ఉరి వేసుకున్న సమయంలో ఇంటి వద్ద వృద్ధురాలైన నానమ్మ మాత్రమే ఉందన్నారు. తల్లి గతంలోనే మృతి చెందగా ప్రస్తుతం తండ్రి సత్యనారాయణతో కలిసి ఉంటున్నాడని తెలిపారు. మృతుడి తండ్రి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

హైజంప్‌లో గోల్డ్ మెడల్

ప్రజాశక్తి - రామచంద్రపురం

స్థానిక కృతివెంటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి పోలినాటి విజయభార్గవి చంద్రకళ హైజంప్‌లో బంగారు పతకాన్ని సాధించింది. ఎపి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించిన జూనియర్ ఇంటర్ డిస్టిక్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో విజయభార్గవి బంగారు పతకాన్ని అందుకుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణ ఆమెను అభినం దించారు.

ఆక్సిజన్ అసోసియేషన్‌కు అవార్డు

ప్రజాశక్తి - మామిడికుదురు

స్వచ్ఛ- ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పాశర్లపూడికి చెందిన ఆక్సిజన్ అసోసియేషన్‌కు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రత్యేక అవార్డు అందుకున్నారు. సోమవారం అమలాపురంలో జరిగిన సమావేశంలో కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ చేతుల మీదుగా ఆక్సిజన్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కటికరెడ్డి గంగాధర్ ఈ అవార్డును అందుకున్నారు.

అర్జీలు పునరావృతం కాకుండా చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

ప్రజల నుంచి వస్తున్న అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో సుమారు 150 అర్జీలను స్వీకరించినట్లు తెలిపారు. ఆయా అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా విచారించి నూటికి నూరు శాతం అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు ఇచ్చే అర్జీల పట్ల అధికారులు ఆసత్వం ప్రదర్శించకూడదని, సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న అర్జీలను తక్షణమే పరిష్కరించాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ప్రజల నుంచి అర్జీలు పునరావృతం అయ్యే అవకాశం ఉందన్నారు. నిబంచనల ప్రకారం అర్జీలు ఉన్నాయో లేదో ముందుగా పరిశీలించాలన్నారు. గడువు దాటిన అర్జీలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కార మార్గాలు చూపాలన్నారు. మండల, డివిజన్ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను మాత్రమే జిల్లా స్థాయిలో నివేదించాలని ఆయన సూచించారు. ఇద్దరు వికలాంగులకు సాంకేతిక విద్యాభ్యాసం నిమిత్తం ఉచితంగా ల్యాప్‌టాప్‌లను కలెక్టర్ విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా ఉచితంగా బహుకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కె.మాధవి, సమగ్ర శిక్ష ఎపిసి జి.మమ్మీ, డిఆర్‌డిఎ పీడీ గాంధీ, జిల్లా స్థాయి అధికారులు పాల్గొ న్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్, ఇతర అధికారులు

వృత్తి నైపుణ్యంలో మెలకువలు అవసరం

ప్రజాశక్తి - రామచంద్రపురం

మారుతున్న ఆధునిక కాలానికి అనుగుణంగా ద్విచక్ర వాహన మెకానిక్‌లు వృత్తి నైపుణ్య మెలకువలు పెంపొందించుకోవాలని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. 78 మంది ద్విచక్ర వాహన మెకానిక్‌లకు నెల రోజులపాటు ద్రాక్షారామలో ఇవ్వనున్న ఉచిత శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా, నైపుణ్యాన్ని అందిపుచ్చు కుని పోటీ పడాల్సిన పరిస్థితి ఉందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మెకానిక్‌లకు ముద్ర రుణాలు ఇచ్చి ఆదుకునేందుకు, బ్యాంకు అధికారులతో మాట్లాడి కృషి చేస్తానన్నారు. మెకానిక్‌ల అభ్యర్థన మేరకు మెకానిక్‌ల అసోసియేషన్ భవనానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. నియోజవర్గంలో యువతి యువ కుల కోసం ఇప్పటికే పలు వృత్తి నైపుణ్య శిక్షణలు ఇచ్చి వారి ఉపాధికి ఊతం ఇస్తున్నారని తెలిపారు. బైక్ రిపేర్ శిక్షణ నిపుణులు శివగణేష్ మాట్లాడుతూ మెకానిక్‌లకు స్కానింగ్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు కొత్తపల్లి శ్రీనుబాబు, బలుసు శివప్రసాద్, పెంకే సాంబశివరావు, కోట తాతబ్బాయి, పలివెల ప్రకాష్, తిరుమలరావు, మెకానిక్ యూనియన్ నాయకులు పిల్లా మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా శిబిరంలో మాట్లాడుతున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

అడవుల సంరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అడవుల సంరక్షణ అందరి బాధ్యత అని ఫారెస్ట్ రేంజ్ అధికారి జి.ఈశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని వన్నె చింతలపూడి జడ్పి ఉన్నత పాఠశాలలో వన్యప్రాణి వారోత్సవ కార్యక్రమం జరిగింది. పాఠశాల హెచ్ఎం జి.నాగసత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన అడవుల వలన ఉపయోగాలు, మడ అడవులు పెంచడం వలన లాభాలపై అవగాహన కల్పించారు. చెట్లు లేకపోవడం వలన దివిసీమ ఉప్పెన, 1996లో తుపాను వలన సముద్ర తీర ప్రాంతంలో ఎక్కువగా నష్టం కలిగిందని వివరించారు. మడ అడవుల పెంపకం, సరుగుడు చెట్లు నాటడం, వణ్యప్రాణులను సంరక్షించడం వంటి అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ ఎలిపే ముత్యాలబాబు, ఎఫ్ఎస్ఒ డిఎస్ఎన్.మూర్తి, ఎఫ్‌బిఒలు ఎం.సత్యసాయిబాబు, యు.శ్రీనివాసరావు, బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఫారెస్టు రేంజర్ ఈశ్వరరావు

చంద్రబాబు చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న సర్పంచ్, కార్యదర్శి

అవార్డు అందుకున్న లొల్ల సర్పంచ్

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని లొల్ల సర్పంచ్ కాయలు జగన్నాథం, కార్యదర్శి కృష్ణమాచార్యులు సిఎం చంద్రబాబు చేతుల మీదుగా స్వచ్ఛ గ్రామ అవార్డును అందుకున్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక కృషి ఫలితంగా లొల్ల పంచాయతీ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవడంతో ఈ అవార్డు దక్కిందని సర్పంచ్ తెలిపారు. ప్రభుత్వం నిర్వహించిన ఐవిఆర్ఎస్‌కాల్స్ ద్వారా 90 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేయడంతో ఈ అవార్డు వచ్చింది.

12న సమగ్ర శిక్ష అభియాన్ మహాసభ

ప్రజాశక్తి - మామిడికుదురు

ఈ నెల 12న విజయవాడలో జరిగే సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని జెఎసి జిల్లా కార్యదర్శి బత్తుల శ్రీనివాస్ కోరారు. సోమవారం స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంటిఎస్ అమలు, హెచ్ఆర్‌సి పాలసీ ప్రకటించాలని, గ్యాట్యూటీ ఇవ్వాలని, ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్ల కు పెంచాలని తదితర డిమాండ్ల పరిష్కారం చర్చించడం జరుగుతుందన్నారు. ప్రతి సమగ్ర శిక్ష ఉద్యోగి తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపిచ్చారు. ఈ సమావేశంలో మండల జెఎసి అధ్యక్షులు చిర్ర మణికుమార్, కార్యదర్శి ఎరుబండి మధు, మండల పిటిఐ అధ్యక్షులు గాలిదేవర రామకృష్ణ, సిఆర్‌పిలు హేమలత, జ్యోతి, కళాధర్ పాల్గొన్నారు

పేద విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేత

ప్రజాశక్తి - ఆలమూరు

పేద విద్యార్థి చదువుకు అవసరమైన ల్యాప్‌టాప్‌ను ఎన్ఆర్ఐ అత్తిలి రమేష్ అందజేశారు. మండలంలోని బడుగువానిలంకకి చెందిన కోమలి రమాదేవి పదో తరగతి వరకు చెముడులంక హైస్కూల్లో చదివి మెరుగైన ఫలితాలు సాధించింది. ఆర్థిక స్తోమత లేక చదువును ఆపేసిన ఆమెకు చదువును అందించే లక్ష్యంతో మడికికి చెందిన అత్తిలి రమేష్ ఆమెను దత్తత తీసుకున్నారు. ఎన్ఆర్ఐ రమేష్ సోమవారం తన బాల్య మిత్రులు చిట్టూరి చిట్టిబాబు, చెక్కపల్లి వీర్రాజు, చెల్లబోయిన వీరవెంకట సత్యనారాయణ, తన సోదరుడు అత్తిలి వెంకట్రావు చేతుల మీదుగా ల్యాప్‌టాప్‌ను అందజేశారు.

జిఎస్‌టి తగ్గింపుపై అవగాహన

ప్రజాశక్తి - యంత్రాంగం

మామిడికుదురు జిఎస్‌టి తగ్గింపుపై ప్రజలకు అవగాహన కార్యాక్రమాన్ని సోమవారం నగరం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాలెం రమణకుమారి, పంచాయతీ కార్యదర్శి కూనపరెడ్డి సురేష్ మాట్లాడారు. అనంతరం గ్రామంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాలె సుబ్బారావు, పంచాయితీ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** జిఎస్‌టి తగ్గింపుపై స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ప్రభాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె.చిట్టిబాబు, ఐక్యూ ఎసి కో ఆర్డినేటర్ ఎన్.తులసిలక్ష్మి, వాణిజ్య విభాగ అధిపతి ముబిన్ మహమ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు. **రావులపాలెం** స్థానిక రెడ్డి కల్యాణ మండపంలో ఎంపిడిఒ సిహెచ్‌విఎఆర్.సుబ్రహ్మణ్యం అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ శ్రీకర్, డిపిఒ డి.శాంతకుమారి, జిల్లా హార్టికల్చర్ అధికారి రమణ, అసిస్టెంట్ జిఎస్‌టి కమిషనర్ సునీల్, వెటర్నరీ ఎడి ఉమామహేశ్వర రెడ్డి, చాంబర్ అధ్యక్షుడు పోతంశెట్టి కనికిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి గురు బ్రహ్మ అవార్డు

ప్రజాశక్తి - కొత్తపేట

స్థానిక విద్యా బాల మందిర్ ఉపాధ్యాయుడు కుసుమ సుధాకర్ గురుబ్రహ్మ అవార్డు అందుకున్నారు. ఆదివారం రాజమహేంద్రవరంలో రాజమహేంద్రవరం ఎడ్యుకేషన్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం అవార్డును అందుకున్న ఉపాధ్యాయుడిని కరస్పాండెంట్ ఆర్.అనురాధ అభినందించారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో పిజిఆర్ఎస్

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి రాహుల్ మీనా అర్జీదారులతో ముఖాముఖీ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను డివిజన్ స్థాయి పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆయా సమస్యలపై చట్టపరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీదారుల ఇబ్బందులను మానవతాదృక్పథంతో ఆలోచించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 31 మంది అర్జీలను అందించారని ఎస్‌పి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి పివిఆర్‌పిబి.ప్రసాద్ పాల్గొన్నారు.

అవార్డు పట్ల ఎంఎల్ఎ హర్షం

ప్రజాశక్తి - మండపేట

స్వచ్ఛతాహీ సేవలో మండపేట మున్సిపాలిటీకి జిల్లాలో మొదటి స్థానం రావడం పట్ల రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు కృషి చేసిన మున్సిపల్ కమిషనర్ రంగారావుకు, శానిటరీ హెల్త్ ఇన్‌స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు, పారిశుధ్య కార్మికులకు ఆయన అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లోనూ ఉద్యోగులు, సిబ్బంది ఇదే అంకిత భావంతో పనిచేసి పారిశుధ్యంలో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు.

బ్రహ్మోత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వానం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వేంకటేశ్వర స్వామి 13వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని కలెక్టర్ మహేష్ కుమార్‌కు ఆలయ ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిసి నల్లం సూర్య చక్రధర్‌రావు ఆహ్వానపత్రికను అందజేశారు. ఆయనాతోపాటు, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎస్‌పి రాహుల్ మీనాకు ఆహ్వాన పత్రికను అందజేసినట్లు వారు స్థానిక మీడియాకు తెలిపారు.

ఐసిడిఎస్ పీడీకి పలువురి అభినందన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

జిల్లా శిశు సంక్షేమ శాఖ పీడీగా నియమితులైన టి.నాగమణికి పలువురు అభినందనలు తెలిపారు. సోమవారం ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఒలు ఆమెను మర్యాద పూర్వకంగా కలిశారు. మహిళా కమిషన్‌లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతపై ఐసిడిఎస్ పీడీగా రావడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా పీడీ నాగమణి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ అధికారులు, సిబ్బంది సహకారంతో విధులు నిర్వర్తిస్తానని అన్నారు.

రామచంద్రపురం ఆర్‌టిసి డిపోకు అవార్డు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం ఆర్‌టిసి డిపోకు జిల్లాస్థాయిలో 'స్వచ్ఛ ఆంధ్ర అవార్డు' లభించింది. ఈ అవార్డును కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ చేతులమీదుగా డిపో మేనేజర్ పేపకాయల భాస్కర్‌రావు అందుకున్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ డిపో కార్మికుల సమైక్య కృషి, క్రమశిక్షణతోనే ఈ అవార్డును సాధించగలిగామని అన్నారు.

రికార్డ్ అసిస్టెంట్ మృతికి సంతాపం

ప్రజాశక్తి - మండపేట

మండపేట పురపాలక సంఘం రికార్డ్ అసిస్టెంట్ మేడిశెట్టి వెంకటేశ్వరరావు (58) ఆకస్మిక మృతి భాదాకరమని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు విచారం వ్యక్తం చేశారు. బాధ్యతగా పనిచేసే మంచివ్యక్తిని కోల్పోవటం దురదృష్టకరమని అన్నారు. వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నట్టు సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ తెలిపారు. సోమవారం గొల్లవిల్లి పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ అరిగెల నానాజీ, పంచాయతీ కార్యదర్శి ఎండి షెహన్ షా పర్యవేక్షించారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని సర్పంచ్ వాసంశెట్టి సునీత అన్నారు. సోమవారం మండలంలోని మాచర పంచాయతీ కార్యాలయం వద్ద ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు, సూపర్‌వైజర్ మాణిక్యం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎ.వేణి, నాయకులు జి.జయబాబు, జి.తారకృష్ణ, కె.సురేష్‌బాబు, పాల్గొన్నారు.

మహారాజశ్రీ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

E.P. No. 13/2024
O.S. No. 1007/2023

Between:
పడాల వెంకటరమణ -డిక్రీ హోల్డర్
AND
గంగోలు వెంకటకృష్ణ, S/o. గోవిందరావు, 58 సం॥లు, రేషన్ డిపో డీలర్, వేమగిరితోట, కడియం మండలం, తూ॥గో॥జిల్లా -జడ్జిమెంట్ డెటార్

పై నెంబరు పిటీషన్‌లో జడ్జిమెంట్ డెటార్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది. 14-10-2025వ సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేని ఎడల సదరు పిటీషన్‌ను పరిహారములను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.మహాలక్ష్మి
పి.శ్రీనివాస్, అడ్వకేట్స్
రాజమహేంద్రవరం రాజమహేంద్రవరం
06-10-25 సెల్: 9640601917

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL, COMMISSION, KAKINADA

C.C. NO. 102/ 2025

Between:
Y.Satyambika ...*Complainant*
AND
Satya Deva Scooters, Rep. By Its Authorized Person, D.No. 6-232, Achimpeta Junction, Pithapuram Road, Kakinada - 533005 Andhra Pradesh ...*1st Opposite Party*

The above complainant filed the above case against you for costs of Battery and for damages and you have to appear before the above Hon'ble Commission **on 21-10-2025 at 11-00 a.m.** and submit your objections if any failing which the case will be disposed off in your absence

G.V.S. Vinayaka Rao
Advocate
Kakinada Kakinada
06-10-2025 Cell: 9848479893

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో

E.P. No. 47/2017
O.S. No. 167/2014

Between:
శ్రీ రామేశ్వరస్వామి వారి దేవస్థానం, గున్నేపల్లి అగ్రహారం, rep. by its కార్యనిర్వహణాధికారి ...DHr/వాది
AND
గోసంగి అయ్యప్ప -JDr/ప్రతివాది

వేలం ప్రకటన

పై నంబరు డిక్రీ ప్రకారం DHr/ వాదికి ఇందలి JDr/ ప్రతివాది వలన రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం సదరు JDr/ ప్రతివాది సంపూర్ణ హక్కు భుక్తములో ఉన్న ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని పై శ్రీ కోర్టు వారి ఎదుట **ది. 27-10-2025న గం॥ 10.30 ని॥ల** నుండి లగాయితూ వేలం వేయబడును కావున పాటదారులు 1/4 వంతు ధరావతు సొమ్ముతో హాజరు అయ్యి వేలం పాడుకొనవచ్చును. ఇతర వివరములకు శ్రీ కోర్టు వారి అమీనా గారిని గాని, DHr ప్లీడరు నుండి తెలుసుకొనవచ్చును.

వేలం ఆస్తి వివరం: ఇదివరలో తూ॥గో॥జిల్లా, ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేట సబ్ రిజిస్ట్రీలో చేరిన గున్నేపల్లి అగ్రహారం గ్రామం తాలూకు జి.మెరక ఆర్.ఎస్. నెం. 36/1, ఎ. 0.20 సెంట్లు భూమికి హద్దులు. **తూర్పు:** గోసంగి వెంకటరత్నం భూమి. **పడమర:** పుంత. **ఉత్తరం:** కర్రా సుబ్బలక్ష్మి భూమి. **దక్షిణం:** ముత్తాబత్తుల నరసింహమూర్తి భూమి.

ఇందలి నానావిధ ఫలవృక్షములు, ఈజిమెంటు హక్కులతో సహా.

DHr Value: Rs. 40,000/-
Amin Value: Rs. 4,00,000/-

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులపై)
కళా వెంకట్రావు
DHr తరపు న్యాయవాది, అమలాపురం
సెల్: 9440147955

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

A.S. No. 38/2025

Between:
Kovvuri Sirisha Devi, W/o. late Srinivasa Rao, age 36 years, R/o. Akhil Apartments, Danavaipeta, Rajamahendravaram, E.G.Dist., ...*Appellant*
AND
Gadiyam Lakshminarayana, S/o. Venkataramayya, age 49 years, R/o. D.No. 85-40-4/2, Model Colony, Opp: J.G.Gardens, Rajamahendravaram, E.G.Dist., ...*Respondent*

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 23-10-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వి.ఎస్.ఆర్.ఎస్.నాయుడు
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
6-10-25 సెల్: 9966001900

మహారాజశ్రీ గౌరవనీయులైన రాజమహేంద్రవరం 7వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఏ. నెం.648/2022
ఓ.యస్. నెం.623/2017

పార్టీలు:-
పెన్మత్స సింధుజ వగైరాలు ...పిటీషనర్లు
మరియు
దాసర జగదాంబ వగైరాలు ...రెస్పాండెంట్లు

14. కొల్లెపర రామలక్ష్మి సూర్య భవాని, (భర్త) పవన్ సందీప్, హిందువు, వయస్సు 36 సం॥లు, డోరు నెం. 3-121 రు, ఆంజనేయస్వామి గుడి వెనుక, రావులపాలెం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
20. వాగు రామలక్ష్మి, (భర్త) బుల్లి మల్లంరాజు, హిందువు, వయస్సు 49 సం॥లు, చిరుపురం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా.
21. కోడూరి వీరభద్రమ్మ, (భర్త) శ్రీనివాస గుప్త, హిందువు, వయస్సు 49 సం॥లు, చిరుపురం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా.

పై పిటీషనర్లు పై దావాలో జారీ చేసిన అబెట్‌మెంటును రద్దు చేయమని దాఖలు చేసిన పై పిటీషను మీ హాజరుకు గాను ది. 10-10-2025 తేదీకి వాయిదా అయిఉన్నది. కావున మీరు పై కోర్టు ఎదుట **ది. 10-10-2025వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10-30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై గ్రంథము మీ పరోక్షమున నిర్ధారింపబడును.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
పిటిషనర్ తరపున అడ్వకేట్,
డోరు నెం.86-11-11/1, వాడ్రేవునగర్,
తిలక్ రోడ్డు, రాజమహేంద్రవరం.

మహారాజశ్రీ గౌరవనీయులైన రాజమహేంద్రవరం 7వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఏ. నెం.647/2022
ఓ.యస్. నెం.623/2017

పార్టీలు:-
పెన్మత్స సింధుజ వగైరాలు ...పిటీషనర్లు
మరియు
దాసర జగదాంబ వగైరాలు ...రెస్పాండెంట్లు

14. కొల్లెపర రామలక్ష్మి సూర్య భవాని, (భర్త) పవన్ సందీప్, హిందువు, వయస్సు 36 సం॥లు, డోరు నెం. 3-121 రు, ఆంజనేయస్వామి గుడి వెనుక, రావులపాలెం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
20. వాగు రామలక్ష్మి, (భర్త) బుల్లి మల్లంరాజు, హిందువు, వయస్సు 49 సం॥లు, చిరుపురం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా.
21. కోడూరి వీరభద్రమ్మ, (భర్త) శ్రీనివాస గుప్త, హిందువు, వయస్సు 49 సం॥లు, చిరుపురం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా.

పై పిటీషనర్లు మిమ్ములను 1వ మరియు 3వ ప్రతివాదుల యొక్క వారసులుగా చేర్చుటకు జరిగిన జాప్యమును క్షమించమని దాఖలు చేసిన పై పిటీషను మీ హాజరుకు గాను ది. 10-10-2025 తేదీకి వాయిదా అయిఉన్నది. కావున మీరు పై కోర్టు ఎదుట **ది. 10-10-2025వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10-30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై గ్రంథము మీ పరోక్షమున నిర్ధారింపబడును.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
పిటిషనర్ తరపున అడ్వకేట్,
డోరు నెం.86-11-11/1, వాడ్రేవునగర్,
తిలక్ రోడ్డు, రాజమహేంద్రవరం.

మహారాజశ్రీ గౌరవనీయులైన రాజమహేంద్రవరం 7వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఏ. నెం.649/2022
ఓ.యస్. నెం.623/2017

పార్టీలు:-
పెన్మత్స సింధుజ వగైరాలు ...పిటీషనర్లు
మరియు
దాసర జగదాంబ వగైరాలు ...రెస్పాండెంట్లు

14. కొల్లెపర రామలక్ష్మి సూర్య భవాని, (భర్త) పవన్ సందీప్, హిందువు, వయస్సు 36 సం॥లు, డోరు నెం. 3-121 రు, ఆంజనేయస్వామి గుడి వెనుక, రావులపాలెం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
20. వాగు రామలక్ష్మి, (భర్త) బుల్లి మల్లంరాజు, హిందువు, వయస్సు 49 సం॥లు, చిరుపురం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా.
21. కోడూరి వీరభద్రమ్మ, (భర్త) శ్రీనివాస గుప్త, హిందువు, వయస్సు 49 సం॥లు, చిరుపురం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా.

పై పిటీషనర్లు మిమ్ములను 1వ మరియు 3వ ప్రతివాదుల యొక్క వారసులుగా చేర్చమని దాఖలు చేసిన పై పిటీషను మీ హాజరుకు గాను ది. 10-10-2025 తేదీకి వాయిదా అయిఉన్నది. కావున మీరు పై కోర్టు ఎదుట **ది. 10-10-2025వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10-30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై గ్రంథము మీ పరోక్షమున నిర్ధారింపబడును.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
పిటిషనర్ తరపున అడ్వకేట్,
డోరు నెం.86-11-11/1, వాడ్రేవునగర్,
తిలక్ రోడ్డు, రాజమహేంద్రవరం.

వేలం ప్రకటన

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు, రాజమహేంద్రవరం

యు.పి. నెం. 55/2023 ఇన్ ఒ.ఎస్. నెం. 52/2017

బిట్వీన్:
సత్తి విజయలక్ష్మి -పిటీషనర్/ డి.హెచ్.ఆర్.
మరియు
కట్టా వెంకటలక్ష్మి -రెస్పాండెంట్/ జె.డి.ఆర్

పై నెంబరు యు.పి. నందు డిక్రీ బాకీ నిమిత్తం రెస్పాండెంట్‌కు చెందిన ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని ది. **23-10-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు** శ్రీ కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం వేయబడును. కావలసిన వారు హాజరు అయ్యి షెడ్యూలు ఆస్తి పాడుకొనవచ్చును.

షెడ్యూలు ఆస్తి వివరం

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం రిజిస్ట్రేషన్ జిల్లా, రాజమహేంద్రవరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు పరిధి, రాజమహేంద్రవరం అర్బన్ మండలం, రాజమహేంద్రవరం పట్టణం, 23వ వార్డులో ... డోర్ నెం. 23-354, పాత ఓ.ఎస్. నెం. 42-3-2, కొత్త ఆర్.ఎస్. నెం. 42-3-2/2 గల దానిలో కొలతలు, హద్దులు.

1వ ప్రతి: **తూర్పు:** కట్టా శ్యామల గారి ఇల్లు మరియు ఇందలి 2వ ప్రతి షెడ్యూలు సరాల సోమలమ్మ గారి స్థలము కొలత - 23.3 అ॥. **పడమర:** సరాల సోమలమ్మ గారి ఇల్లు - 23.3 అ॥. **ఉత్తరం:** కట్టా శ్యామల గారి ఇళ్ళ స్థలము - 12.3 అ॥ **దక్షిణం:** రాజవీధి - 12.3 అ॥
పై హద్దుల మధ్య 31.2/3 చ॥గజములు = 26.42 మీటర్లు స్థలము మరియు ...

2వ ప్రతి: **తూర్పు:** సరాల సోమలమ్మ గారి స్థలము - 3.4 అ॥. **పడమర:** 1వ ప్రతి గోడ - 3.4 అ॥. **ఉత్తరం:** కట్టా శ్యామల గారి ఇంటి గోడ - 5.0 అ॥. **దక్షిణం:** సరాల సోమలమ్మ గారి ఇంటి గోడ - 5.0 అ॥
పై హద్దుల మధ్య 1.8/9 చ॥గజములు = 1.50 మీటర్లు స్థలము మరియు ...

3వ ప్రతి: **తూర్పు:** ఎమ్.సుబ్బారావు గారి బ్రాహ్మణుల గోడ - 5.3 అ॥. **పడమర:** మునిసి సుబ్బారావు గారి ఇంటి స్థలము - 5.3 అ॥. **ఉత్తరం:** కట్టా ... - 6.3 అ॥. **దక్షిణం:** మునిసి సుబ్బారావు గారి ఇంటి స్థలము - 6.3 అ॥
పై హద్దుల మధ్య 3.2/3 చ॥గజములు ... వెంకటలక్ష్మి గారికి గల 1/3వ వంతు ఉమ్మడి హక్కు ...

మొత్తం మూడు ప్రతులు కలిపి 34.7 చ॥ = 29.01 మీటర్ల విస్తీర్ణం గల స్థలము ... ఇందలి 1వ ప్రతి నందు గల డాబా ఇల్లు మరియు 2వ ప్రతి నందు గల ... 3వ ప్రతి నందు గల బ్రాహ్మణుల ...

జారుకు ధర : 14,12,700/-
డి.హెచ్.ఆర్. ధర : 12,00,000/-
జె.డి.ఆర్. ధర : ప్రవులేదు
అమీనా ధర : 20,00,000/-

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
బి.సదాశివరావు
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
6-10-25 సెల్: 9441473982